RNI NO. 2011/39006


# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 2 సంచిక : 217 ఆదివారం 10, ఆగస్టు 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



తిరుమలలో శ్రావణ పౌర్ణమి

## గరుడ సేవ



## విద్యతోనే సమాజంలో...

# ఉన్నత శిఖరాలు

- ❖ ఎస్టీల కోసం ప్రత్యేక జాబ్ మేళాను ఏర్పాటు చేస్తాం
- ❖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి, పబ్లిక్ టుడే, ఆగస్టు 9**

సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటేఅని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక గిరిజన సంక్షేమ భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ఒక ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు,

- మిగతా 2లో..



# మోడీ కనుసన్నల్లో రాజ్యాంగ సంస్థలు




- ◆ ఎన్నికల కమిషన్‌ది పూర్తి బాధ్యతారాహిత్యం
- ◆ జగన్‌కు మోడీ, అమిత్‌షా లే రక్షణ
- ◆ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా మారిన చంద్రబాబు
- ◆ తిరుపతిలో దళిత యువకుడిపై దాడి దుర్మార్గం
- ◆ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ

**తిరుపతి, పబ్లిక్ టుడే బ్యూరో:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సింది పోయి,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పాలన సాగిస్తున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు.తిరుపతి నగరంలో సీపీఐ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేవలం చంద్రబాబు నాయుడు,నితీష్ వల్ల మనుగడ సాగిస్తోంది అన్నారు. .అమెరికా అధ్యక్షుడు ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్నారని,ట్రంప్ ను మోడీ ఇప్పటివరకు వ్యతిరేకించడం లేదని తెలిపారు. ట్రాంప్ ఆర్థిక ఆంక్షల పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తున్నా మోడీ కి జ్ఞానోదయం కాకపోవడం దురదృష్టకరం అన్నారు. సంచాలనాత్మకంగా ప్రచారంలో ఉన్న దొంగ ఓట్ల జాబితా ఎన్నికల కమీషన్ నిర్లక్ష్యపు పనితీరు కు అద్దం పడుతోందన్నారు.గతం లోనే ఓట్ల చేర్పులు, తొలగింపులపై తిరుపతిలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఆధారాలతో సీపీఐ ఆధ్వర్యంలో చూపించామని గుర్తు

- మిగతా 2లో..

# విద్యతోనే సమాజంలో ఉన్నత శిఖరాలు

(మొదటిపేజీ తరువాయి)

అలవాట్లు ఉంటాయని, ఇక్కడున్న వారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సంప్రదాయాలను, కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. మారుతున్న పరిస్థితుల్లో వేగవంతమైన ప్రపంచంలో అవన్నీ ఈ నాటికి కూడా ఉన్నాయంటే విశేషమన్నారు. నృత్యాలలో కూడా లంబాడా, బంజారా, వివిధ రకాల నృత్యాలు ఉన్నాయని వేషధారణ కొన్ని చోట్ల ఇంకా ఇప్పటికీ ఆచరిస్తున్నారని తెలిపారు. గిరిజనులు తినే ఆహారం చాలా పౌష్టికమైనదని ఈ నాటికి చాలామంది డాక్టర్లు దానిని గుర్తించి ఇప్పుడు సుగర్, బీపీ, ఇతర ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చినా గిరిజనులుసహసిద్ధంగా, ప్రకృతిపరంగా పండేటటువంటి చిరుధాన్యాలను సూచిస్తారన్నారు. ఈ రోజు చాలామంది నేతలు సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారని ముందుగా ఈ భవనం నుండే మొదలు పెట్టడం జరుగుతుందని మరమ్మత్తులు మరియు నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి ఈ నెలాఖరులోపు ఇంకో 20 లక్షల రూపాయలు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. తుడా చైర్మన్ మరియు కార్పొరేషన్ వారితో మాట్లాడి అదనంగా 10 లక్షలు మంజూరు కోరడం జరుగుతుందన్నారు.

జిల్లాలో కొన్ని మండలాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చారని ఇంకా కొన్ని మండలాల్లో ఇవ్వాల్సిఉందని, గతంలో కూడా నాకు అనుభవం ఉందని గతం పాడేరులో 76 వేల ఎకరాలు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు 52 వేల మంది గిరిజన కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. మూడు నాలుగు నెలల్లో దానికి ప్రత్యేకంగా తీసుకొని చేయడం జరుగుతుందన్నారు. జీ 6 కి సంబంధించి కొన్ని సమస్యలు చెప్పియున్నారని, ఇప్పటికే రుయా హాస్పిటల్ ఔట్ లెట్ పెట్టడం జరిగిందని, ఇంకోటి పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ అనే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మన జిల్లాలో ప్రతి మండలం నుండి అన్ని వర్గాలకు చెందిన వారిని గుర్తించి ఈ అవార్డ్స్ ని అందజేయడం జరుగుతుందన్నారు. గిరిజన పిల్లలు ఎక్కువగా 10 చదివి ఐటీఐ చేస్తారని, ఇంటర్మీడియట్ దగ్గర ఆపేస్తుంటారని, తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంచుకోబడుతున్నారని, చాలా తక్కువ మంది ప్రభుత్వ సంస్థలకు వెళ్తున్నారని, మన జిల్లాలో ఎన్నో పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఎస్టీల కొరకు ఒక ప్రత్యేక జాబ్ మేళాను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

హథీరాం బాబాజీ మఠం భూములు ఆక్రమణకు గురయ్యాయని వాటి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని తొలగించి ఆక్రమణకు గురి అవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆదివాసులు ఉన్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి , హౌసింగ్ లో ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి కూడా కొండ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు రోడ్లు వేయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారని, దాదాపు 450 కోట్ల రూపాయలు రోడ్ల నిర్మాణం కొరకు వెచ్చించడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటే. ప్రభుత్వం అమలుచేసి పి4 కార్యక్రమాన్ని అంటే అట్టడుగున్నటువంటి 20 శాతం మందిని బాగా ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది దత్తత తీసుకొని వారికి నైపుణ్య పరంగా, ఆర్థిక పరంగా, విద్య పరంగా , ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, వారి అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకాలు అందించాలన్నారు. నేను కూడా 5 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని , వారి అవసరాను తెలుసుకొని వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో 82 వేల కుటుంబాలను గుర్తించి, వారిలో 42 వేల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఒకవైపు సంక్షేమం, ముఖ్యమంత్రి గారు మరో వైపు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

అనంతరం ఏపి హస్తకళా కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసులు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కొండ ప్రాంతంలో ఉన్న ప్రతి ఆదివాసీ కుటుంబానికి గౌ. రాష్ట ఉపముఖ్యమంత్రి గారు వర్షా కాలం నేపథ్యంలో తన సొంత డబ్బులతో బెడ్ షీట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మీరు తయారు చేస్తున్న వస్తువులను ఒక సరసమైన ధరలను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

అనంతరం 10 వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పారితోషకం అందజేశారు. కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, గిరిజన సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కృష్ణ, బంజార సంఘం ప్రెసిడెంట్, తలుపుల మల్లికార్జున, యానాది సంఘం ప్రెసిడెంట్, గిరిజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమన్, వసంతమ్మ యానాది మహిళా సెక్రటరీ, రిటైర్డ్ డీఎఫ్ఓ భాస్కర్, టిటిడి ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గిరిజన నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ కనుసన్నల్లో రాజ్యాంగ సంస్థలు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో నిరూపించారని అన్నారు. ఎన్నికల కమీషన్ ప్రజాస్వామ్యబద్దంగా వ్యవహరించలేదన్నారు. స్వతంత్ర సంస్థలు గా పనిచేయాల్సిన వ్యవస్థలు మోడీ నియంత్రణ లోని వెళ్లిపోయా యన్నారు. ఇటీవల ఉగ్రదాడి లో మరణించిన వారికి కేంద్రం పూర్తి ఆర్థికసాయం అందించలేదన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుపై న్యూయార్క్ కోర్టులో మాజీ ముఖ్యమంత్రి పై కేసు నడుస్తోందన్నారు.స్మార్ట్ మీటర్లు అమర్చితే దేశ వ్యాపితంగా ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. ప్రధాని మోడీ బిసిలలో పుట్టి వారికే మోసం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం కొత్త సీసా లో పాత సారా అన్న చందంగా పాలన సాగుతోందని విమర్శిం చారు. అమరావతి లో భూసేకరణ పేరుతో ప్రభుత్వం వ్యాపారాలు చేస్తున్నారన్నారు. మరోసారి భూసేకరణ చెయ్యాల్సిన అవసరం ఎంటన్నారు. రైతులనుంచి భూములు సేకరించి వ్యాపారులకు అప్పగిస్తున్నారన్నారు. శ్రీకాకుళం లో 1400 ఎకరాల భూమిని కార్గో కు అప్పగించడానికి బాబు ప్లాన్ చేశారని అన్నారు.శ్రీకాకుళం లో ఈనెల 12 న సీపీఐ ఆధ్వర్యంలో తాము ఆందోళన, ప్రత్యక్ష పోరాటం చేస్తామని ప్రకటించారు.ఎపి లో వివేకానంద రెడ్డి హత్యకేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కేంద్ర కటాక్షము లేకపోతే ఎలా బయట తిరుగుతారు అని ప్రశ్నించారు.సీబీఐ నింపాదిగా విచారణ పూర్తయిందని చెబుతున్నా మోడీ,అమిత్ షా లే రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు.తిరుపతి లో దళిత యువకుడిని రూంలో పెట్టి వైకాపా నాయకులు దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.దాడి చేసిన వారు భూమన కరుణాకర్ రెడ్డి,అతని తనయుడు అభినయ రెడ్డి అనుచరులని ప్రచారం సాగుతున్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి ఖండించకపోవడం వెనక అంతర్యం ఏంటని ప్రశ్నించారు.నిందితులు కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద అరెస్ట్ కావడం పై వారిపైనే అనుమానం వస్తోందని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ హరినాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, నగర కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

## రేపు శ్రీకాళహస్తిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**❖ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ❖ కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి ప్రజా గ్రీవెన్స్ పరిష్కార సమావేశం రేపు సోమవారం ఉదయం 9:00 గంటల నుండి శ్రీకాళహస్తి పంచాయతీ రాజ్ అతిథి గృహంలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీకాళహస్తిలో డివిజనల్ అధికారులు పాల్గొంటారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో 11వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరుగుతుంది. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు పాల్గొంటారు. శ్రీకాళహస్తిలో జిల్లా కలెక్టర్ గారు మరియు గౌరవనీయ ఎమ్మెల్యే గారు పాల్గొని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వినతులు, మరియు ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత ఆధారాలతో ఈ సమావేశానికి తీసుకురావలసిందిగా కోరడమైనది. అలాగే, అన్ని శాఖాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించబడింది.

### తుడా నిధులతో

# వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల అభివృద్ధి

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి



**తిరుపతి, పబ్లిక్ టుడే:** గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు శనివారం తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అభివృద్ధిని ఆకాంక్షించే దివాకర్ అన్న కూడా చైర్మన్ గా రావడం తనకు సంతోషంగా ఉందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తుడా పరిధిలో ఉన్న వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల అభివృద్ధికి తుడా నిధులను వెచ్చించాలని కోరారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ స్పందిస్తూ త్వరలోనే వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలలో పర్యటించి తుడా నిధులతో కావలసిన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు తుడా చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాధవ్ సారధ్యం యాత్రను జయప్రదం చేయండి



**తిరుపతి, పబ్లిక్ టుడే:** శనివారం రోజు ఉదయం తిరుపతి నార్త్ మండలం లోని 42 వ డివిజన్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ జీ సారధ్యం యాత్ర కార్యక్రమం నకు రావలసిందిగా కె. టి. రోడ్డు, ఖాధీకాలనీ, శాంతి నగర్ లోని ఇంటి ఇంటికి వెళ్లి ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు. బిజెపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్ నాయకత్వం లో జరిగింది. పై కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు గారు, నార్త్ మండల ఇన్ చార్జ్ పొనగంటి భాస్కర్ , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు కె. లక్ష్మణ్, యోగానంద్, పార్థసారధి, శరత్ కుమార్, ఓం ప్రకాష్ రాయల్, కేశవులు, కె యస్ రాజు, గణేష్ పాల్గొన్నారు.

# గర్భిణులకు వైద్య ఆరోగ్య పరీక్షలు





**రొంపిచెర్ల, ఆగస్టు 09, పబ్లిక్ టుడే:** రొంపిచెర్ల మండల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య ఆరోగ్య పరీక్షలు డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులందరికీ వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన గర్భవతులు అందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అలాగే మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు ప్రతి నెల వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు ప్రతి గర్భవతి చేసుకోవాలి కోరారు. 108 వాహనాన్ని గర్భవతులు కాన్పుకు వినియోగించుకోవాలన్నారు. అలాగే గ్రామంలోకి 104 వాహనం వచ్చినప్పుడు డాక్టర్ దగ్గర పరీక్షలు చేయించుకోవాలని కోరారు. బాలింతసంరక్షణ, శిశు సంరక్షణ, తల్లిపాలు ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ యొక్క ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు ప్రతి గర్భిని స్త్రీ నాలుగో నేల మొదటి వారం లో వేసుకోవాలని అన్నారు. గర్భవతుల్లో రక్త హీనత నివారణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అమ్మని, సూపర్వైజర్ పంకజ, ఎంఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**గంగాధరనెల్లూరు, పబ్లిక్ టుడే ఆగస్టు 9:** సినీ హీరో సూపర్ స్టార్ ప్రిన్స్ ఘట్టమనేని మహేష్ బాబు 50 వ జన్మదిన వేడుకలను మహేష్ బాబు అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు లోకనాథం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు, అనంతరం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఎవరు చేయలేని గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి మహేష్ బాబు అని కొనియాడారు, ఎందరో చిన్నారుల గుండెచప్పుడుకు ఊపిరి పోసిన మహేష్ బాబు లాంటి అగ్ర సినీ హీరో 100 కాలాలపాటు చల్లగా ఉండాలని మనసారా కోరుకున్నారు,తండ్రి బాటలో తనయుడు ప్రయాణం అంటే ఇదేనని నిరూపించుకున్న గొప్ప మనిషి మహేష్ బాబు అన్నారు,ఈ కార్యక్రమంలో మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు కొంబు రాజేంద్రన్, మోహన్,రాజా,ప్రేమ్,మండల నాయకులు, అభిమానులు కృష్ణన్,హరికృష్ణ రెడ్డి, నక్షత్రం, హరిబాబు, ఢిల్లీ కుమార్, చిన్న,మోహన్, మదన్, మహేష్, శేఖర్, సురేష్, సుధీర్,పుష్ప రాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## విశేషాలంకరణలో ప్రసన్న వెంకటేశ్వరుడు



**అప్పలాయగుంట, పబ్లిక్ టుడే:** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వడమాల పేట మండల పరిధిలోని అప్పలాయిగుంట అభయ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న భక్తులు.

రాఖీ పౌర్ణమి , శనివారం సెలవు కావడం తో ప్రసన్న వెంకటేశ్వరుని దేవస్థాన ఆలయానికి శ్రీవారి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని మొక్కలు చెల్లించు కున్నారు. శ్రీవారి దర్శనార్థ కోసం వచ్చే భక్తులకు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం,లడ్డు ప్రసాద వితరణ కోసం ,ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల గాత్రంతో గోవింద నామాస్మరణతో మారు మ్రోగింది.

## ఎంపీ విడుదల కోసం ప్రార్థనలు



**పబ్లిక్ టుడే, సదుం:** అక్రమ కేసులో అరెస్టు అయిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విడుదల కోసం మండల కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శనివారం ప్రత్యేక ప్రార్థనలూ చేశారు. ఆయనకు వెంటనే బెయిల్ మంజూరు కావాలని దువా చేశారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ..ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందునే ప్రభుత్వం ఆయనను వేధించేందుకు అక్రమ కేసులు బనాయించినట్లు వారు ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్ సీపీ నాయకులను అరెస్టు చేసేందుకు ఈ ప్రభుత్వం పాలన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు వీటన్నింటిని గమనిస్తున్నారని, సరైన సమయంలో తగు రీతిలో బుద్ధి చెపుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ బాషా, ఖమ్రుద్దీన్, ఖాజాపీర్, బావాజీ, కాలేషా, మునాఫ్, షబ్బీర్, ఎంఎం బాషా, అంజాద్, సాదిక్, చాను, రెడ్డి ముబారక్ పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 9, పబ్లిక్ టుడే:** శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉంది, పౌర్ణమి సందర్భంగా బీపీ అగ్రహారంలోని పెద్ద గంగమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు అర్చన అలంకరణతో పాటు విశేష పూజలు నిర్వహించారు,అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గోపూజ పూజ విశిష్టత తెలియజేశారు, అనంతరం ఆలయంలో గోవింద నామాలను పటిస్తూ ఆలయ పరిసరాలలో భక్తి భావాన్ని పెంపొందించారు, అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామివారి రక్షణ కంకణాలు శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధానంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూజలు నిర్వహించిన మాంగల్య పసుపు దారాలు పంచముఖ రుద్రాక్షలు భక్తులకు పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో కందస్వామి శెట్టి, శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆరణి మురళీకృష్ణ రెడ్డి,బాలకృష్ణ, ఆనంద రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వి.కోటలో దంచి కొట్టిన వర్షం





**వి.కోట, పబ్లిక్ టుడే: వీకోటలో** దంచి కొట్టిన వర్షం,వర్షంతో తీవ్రంగా నష్టపోయిన మండల రైతులు. వివరాల్లోకి వెళితే గత నాలుగు రోజుల నుంచి వరుణదేవుడు ప్రతిరోజు కురవడంతో భూమి చల్లబడింది. రాఖీ పౌర్ణమి, మరియు ఆదివాసుల దినోత్సవం సందర్భంగా శనివారం ఆదివాసుల దినోత్సవం తోడుగా వర్షం పలమనేరు కుప్పం నియోజకవర్గాల్లో దంచి కొట్టిన వైనం. మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభమైన వర్షం మూడు గంటల వరకు కుండపోత వర్షం కురవడంతో వాగులు, వంకలు చిన్నచిన్న కుంటలు మరవలెత్తాయి.కుంబార్లపల్లి చెరువు మరియు ఎడగూరికి గ్రామానికి చెందిన చెరువు నిండి మరువపోయింది. శనివారం కురిసిన వర్షంలో భాగంగా మండల పరిధిలోని రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా నేలమట్టమైనాయి. ముఖ్యంగా రైతులకు సంబంధించిన పొలాలు నీరు కుంటలుగా మారిపోయాయి. రోడ్లు సైతం అక్కడక్కడ వర్షపు నీరుతో



నిండిపోయాయి. పలు గ్రామాల్లో చెరువులు,కుంటలు మరియు చిన్న చిన్న కాలువలు వర్షపు నీటితో నిండిపోయాయి. వేరుశనగ విత్తనాలు విద్య సమయంలో వరుణ దేవుడు కరుణించకపోయినప్పటికీ ఇప్పటికైనా వర్షాలు కురవడంతో బోర్లు,బావులు రీఛార్జ్ అవుతాయని రైతులు సంతోషిస్తున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మరియు ఉద్యాన శాఖ అధికారులు వెంటనే వర్షాలు ఆగిన తర్వాత రైతులకు జరిగిన నష్టాన్ని గుర్తించి వెంటనే నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు అధికారులు వెంటనే చొరవ చూపాలని వర్షం వల్ల నష్టపోయిన రైతులు వాపోతున్నారు. అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరకడం,విద్యుత్ శాఖ అధికారులు కూడా వెంటనే విద్యుత్తును పునరుద్ధరించాలని రైతులు పేర్కొన్నారు.

# పాలకులు ప్రజల ఓటుహక్కుపై దాడి చేస్తున్నారు

**- ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో సీపీఎం ఓటు కీలకం**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**

**కడప, పబ్లిక్ టుడే ప్రతినిధి:** శనివారం ఉదయం 10 గంటలకు ఒంటిమిట్ట మండల కేంద్రం సిపిఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కడప జిల్లాలో జరుగుతున్న జడ్పిటిసి నియోజకవర్గాల ఒంటిమిట్ట, పులివెందుల ఉప ఎన్నికల్లో సిపిఎం ఓటు పరిమితంగా నైనా కీలకమైందేనని తెలిపారు. ఈ ఎన్నికలను కడప అన్నమయ్య జిల్లాలలోని ప్రజాస్వామ్య వాదులందరూ, పౌర సమాజం దగ్గరగా పరిశీలిస్తుందని, ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఎన్నికల ఫలితాలు వస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా పరిణమిస్తుందని వారు తెలిపారు. నేడు దేశంలో కాషాయ కూటమి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్నికల కమిషన్ను ప్రభావితం చేస్తోందనే విస్తృతమైన మీడియా, ప్రధాన ప్రతిపక్షాల విమర్శలకు, చర్చకు ఎన్నికల కమిషన్ జాతీయ స్థాయిలో ప్రజా ఓటును కొల్లగొట్టేందుకు ఆపరేషన్ ఈవీఎం



ట్యాంపరింగ్లకు అవకాశం లేకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, బిజెపి ఏకచిత్రాధిపత్యం కోసం ఎన్నికల కుట్రలు చేస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు ప్రసాదించిన ఒక మనిషికి ఒక్క ఓటు హక్కు పై దాడి చేసేవారు ఎవరైనా వారి పట్ల ప్రజల విముఖత ఉంటుందని హెచ్చరించారు. సిపిఎం ఒంటిమిట్ట మండల కార్యదర్శి కే.నరసయ్య, సిద్ధవటం సిపిఎం నాయకులు పి.సురేష్ బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వి.రఘు, సిపిఎం ఒంటిమిట్ట మండల కమిటీ సభ్యులు ఎస్.సాంబయ్య ఒంటిమిట్ట మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మహిళలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, పబ్లిక్ టుడే:** రాఖీ పండుగను పురస్కరించుకొని జనసేన పార్టీ వీరమహిళలు.. ఆకేపాటి సుభాషిని, తోట జయంతి, రాధా, శాంతి యాదవ్, అమృత, శిరీష, చందన, లావణ్య, వరలక్ష్మి తదితరులు శనివారం తిరుపతిలోని ఎన్జీవో కాలనీ ఆఫీస్ నందు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కు రాఖీ లను కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాఖీ పండుగ ఎంతో పవిత్రమైనదని, సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే ఈ అపురూపమైన వేడుక రాఖీ పండుగన్నారు. ఆప్యాయత, అనురాగాల నడుమ మా వీరమహిళలతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆనందాన్ని వ్యక్తం చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మహిళలం



దరిపై నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు. మా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పార్టీలో మహిళలకు పెద్దపీట వేస్తారని, అందుకే మా పార్టీలోని మహిళలను వీరమహిళలుగా పిలుస్తామ న్నారు. కూటమి ప్రభుత్వంలో.. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల అధ్యక్షతన రాష్ట్రంలో మహిళలందరూ సంతోషంగా ఉంటారని హామీ ఇచ్చారు. మహిళల రక్షణనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# ఉపాధి కార్మికుల జీవనోపాధే లక్ష్యం

**చంద్రగిరి, పబ్లిక్ టుడే :** ఉపాధి హామీ కార్మికుల జీవనోపాధి పెంపొందించడమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యమని సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి కన్నా రెడ్డి అన్నారు. శనివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం శానంభట్ల గ్రామంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం ఉపాధి కార్మికులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కార్మిక కుటుంబానికి 100 రోజుల పని కల్పించడం, రోజుకి రూ. 307 రూపాయలు వేతనం పొందేలా పనులు చేయాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేసిన ఉపాధి హామీ పనులను గుర్తించి తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఆర్పి సి ఆర్ అండ్ మూర్తి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల హక్కుల కల్పించడంలో రాజీలేదన్నారు. ఉపాధి హామీ పనులలో అక్రమాలకు చోటు లేకుండా కూలీలే పనులు చేసుకుని జీవనోపాధిని




పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేసే పనులు భూగర్భ జలాల పెంపుతులకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు జి. సుబ్రమణ్యం కే సి సుబ్బరాయుడు, ఎస్ రవీంద్ర. ఏ శివప్రసాద్ లు పాల్గొన్నారు.

## రామకుప్పంలో
# ఆదివాసుల అంతర్జాతీయ దినోత్సవం

**రామకుప్పం, పబ్లిక్ టుడే, ఆగస్టు 9:** రామకుప్పంలో అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవాన్ని గిరిజనులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. శనివారం బందార్లపల్లి క్రాస్ వద్ద నుంచి విజలాపురం కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పుల వాయిద్యాలు,టపాకాయలు బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా ఈఎపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గిరిజనుల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దక్కుతుందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఏర్పాటుచేసిన షామియానా ఈదురు గాలులకు ఎగిరి పక్కనే ఉన్న కరెంటు లైన్ పై పడగ కుర్చీలు చిందరవందర అయింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా



లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, కృష్ణ నాయక్ ,రామ్మూర్తి, గంట్లప్ప గౌడు, కామరాజు నాయక్, రఫీ,గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు సుబ్బయ్యకు సన్మానం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 9, పబ్లిక్ టుడే:** ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా శనివారం నెల్లూరు గిరిజన భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఆయనను నెల్లూరు నగర మేయర్ పొట్లూరి. స్రవంతి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా నియమించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివయ్య సేవలో రాష్ట్ర ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టరు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 9, పబ్లిక్ టుడే:** జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. టీడీపీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అంతకు మునుపు ఆయన రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం,స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక పోస్టర్ల ఆవిష్కరణ



**పిచ్చాటూరు, పబ్లిక్ టుడే:** పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ ముత్తు కుమారస్వామి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఆడికృతిక మహోత్సవాలు వైభవంగా జరగనుంది. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. 15వ తేదీ భరణి, 16వ తేదీ ఆడికృత్తిక, 17వ తేదీ రోహిణి తెప్పోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. ఎన్. జి. పి. ఏఎంసి మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, పద్దు రాజు, వాసు రెడ్డి, ఢిల్లీ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుమాంజలి, రాజేశ్వరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సులతో
## సమస్యలు పరిష్కారం
**- బొజ్జల సుధీర్ రెడ్డి**




**శ్రీకాళహస్తి, ఆగస్టు 9, పబ్లిక్ టుడే:** రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు, పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తో కలిసి గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులో పాల్గొని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, రెవెన్యూ అధికారులకు వినతులు ఇవ్వాలన్నారు, రెవెన్యూ అధికారులు భూ సమస్యలకు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు.

## ప్రసన్న వెంకటేశ్వరుని సన్నిలో ఏపీ జస్టిస్...



**వడమాలపేట, పబ్లిక్ టుడే:** మండల పరిధిలోని అప్పలాయిగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం ఆంధ్రప్రదేశ్ జస్టిస్ తుహిన్ కుమార్ కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికీ,శ్రీవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, తిరుపతి ప్రోటోకాల్ కోటేశ్వరరావు, ధనుంజయ నాయుడు , ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కీలపట్ల శ్రీధర్ స్వామికి సన్మానం



**గంగవరం, ఆగస్టు 9, పబ్లిక్ టుడే:** గంగవరం మండలం కీల పట్ల గ్రామంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీధర్ స్వామిని ఈరోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రటరీ సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు నిత్యాన్నదాన సత్రంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మధు మోహన్ రావు మాట్లాడుతూ స్వామివారి సేవలో తరిస్తున్న శ్రీధర్ స్వామి సేవలు విశేషమైనదని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసిన వారిని గుర్తించి సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మధుమోహన్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ స్వామి మధుమోహన్రావు చంద్ర వేణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.


# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

### మహిళలకు చీరలు పంపిణీ చేసిన కోటేశ్వరబాబు




**శ్రీకాళహస్తి, ఆగస్టు 9, పబ్లిక్ టుడే:** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ దేవరమిట్ట ప్రాంతానికి చెందిన పలువురు మహిళలకు రక్షాబంధన్ ను పురస్కరించుకుని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షా బంధన్ తోబుట్టువులకు పవిత్రమైన పండుగ అని చెప్పారు. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తుగా పేర్కొన్నారు. రాఖీ పండుగ శ్రావణ మాసంలో నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు. రాఖీ అంటే అర్థం రక్షణ అని చెప్పారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షించారు. అక్కా చెల్లెళ్లందరికీ ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు సోదర భావంతో మహిళలు కోటేశ్వరబాబుకు రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించారు. మొత్తంగా పండుగ వాతావరణంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాలాపాక్షి నవీన్, కేశవ, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# చండీ హోమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, పబ్లిక్ టుడే:** తాతయ్య గుంట గంగమ్మ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆరణి కి ఆలయ ఈ వో జయకుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తరువాత ఆలయం లో శ్రావణ పౌర్ణమి సంధర్భంగా నిర్వహించిన చండి హెూమంలో అయన పాల్గొని గంగమ్మ ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు వున్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ

**- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**



**తిరుమల, పబ్లిక్ టుడే:** అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు మధ్య ఉన్న అనుబంధానికి, ఆప్యాయతకు, ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.. రాఖీ పౌర్ణమి వేడుకలు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారి ఇంట్లో ఘనంగా జరిగాయి. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి వారి అక్క,చెల్లెలు శోభారాణి, తెజోవతిలు రాఖి కట్టి,స్వీట్స్ తినిపించి ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని సోదరీమణులకు మీ సోదరుడిగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. ప్రతి ఇంట్లో అన్న లేక తమ్ముడు తమ తోడ పుట్టిన అక్క చెల్లెళ్లకు తాను అండగా అన్నాను అనే భరోసా,ధైర్యం ఇవ్వాలని సూచించారు. రాఖీ అంటే కేవలం ఓ దారం కాదు. అది అక్క తమ్ముడు, అన్నా చెల్లె అనుబంధాలకు ఓ భావోద్వేగాల సంకేతమన్నారు.

### సారథ్యం యాత్రను జయప్రదం చేయండి



**తిరుపతి-పబ్లిక్ టుడే:** ఉదయం తిరుపతి నార్త్ మండలం లోని 42 వ డివిజన్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ జీ సారథ్యం యాత్ర కార్యక్రమం నకు రావలసిందిగా కె. టి. రోడ్లు, ఖాధీకాలనీ, శాంతి నగర్ లోని ఇంటి ఇంటికి వెళ్లి ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు. బిజెపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్ నాయకత్వం లో జరిగింది. పై కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు గారు, నార్త్ మండల ఇన్ చార్జ్ పొనగంటి భాస్కర్ , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు కె. లక్ష్మణ్, యోగానంద్, పార్ధసారధి, శరత్ కుమార్, ఓం ప్రకాష్ రాయల్, కేశవులు, కె యస్ రాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### అమెరికా టారిఫ్‌ల నీడలో

# కొత్త మార్కెట్ల వైపు భారత్!!

**భారత ఆర్థిక విభాగం, పబ్లిక్ టుడే :** భారత ఆర్థిక వ్యవస్థలో శనివారం (ఆగస్టు 9, 2025) పలు ముఖ్యమైన పరిణామాలు జరిగాయి. అమెరికా టారిఫ్‌ల ప్రభావం, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ, కంపెనీల ఫలితాలు మరియు పలు పాలసీలు శనివారం వార్తల్లో ప్రధానంగా నిలిచాయి. రక్షాబంధన్ సందర్భంగా బ్యాంకులు మూసివేయబడ్డాయి, అయితే ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి.



**స్టాక్ మార్కెట్:** ఆరు వారాల నష్టాలు, టారిఫ్‌ల ప్రభావం : నిఫ్టీ మరియు సెన్సెక్స్ ఐదేళ్లలో అత్యధికంగా ఆరు వారాలుగా నష్టాలను చవిచూశాయి. అమెరికా టారిఫ్‌లు, వాణిజ్య అనిశ్చితి మరియు మందగించిన ఆదాయాలు దీనికి కారణాలుగా చెప్పబడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన 50% టారిఫ్‌లు భారత ఎగుమతులపై ప్రభావం చూపుతున్నాయి, ముఖ్యంగా ఫుట్‌వేర్ పరిశ్రమలో నైక్, అడిడాస్ వంటి కంపెనీలు కొత్త ఆర్డర్లను నిలిపివేయాలని ఆలోచిస్తున్నాయి. భారత ప్రభుత్వం ఈ టారిఫ్‌లకు ప్రతిస్పందనగా పశ్చిమ ఆసియా, యూరప్ మార్కెట్లలో కొత్త అవకాశాలను అన్వేషి స్తోంది. ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రోత్సా హకాలు అందించాలని ఆలోచిస్తోంది. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, "భారతదేశం ఎవరికీ తలవంచదు, ప్రపంచ వాణిజ్య పునర్నిర్మాణంలో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటుంది" అని అన్నారు.

ఆర్‌బీఐ మానిటరీ పాలసీ: రెపో రేటు అలాగే, ద్రవ్యోల్బణం తగ్గదల : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన మానిటరీ పాలసీలో రెపో రేటును 5.50% వద్ద అలాగే ఉంచింది. 2025-26కు జీడీపీ వృద్ధి అంచనాను అలాగే ఉంచగా, ద్రవ్యోల్బణ అంచనాను 3.7% నుంచి 3.1%కు తగ్గించింది. అక్టోబర్‌లో రేట్ కట్ అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఇన్వెస్టర్లు 2-4 సంవత్సరాల హై-రేటెడ్ బాండ్లపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

**కంపెనీల ఫలితాలు మరియు కార్పొరేట్ పరిణామాలు :** శనివారం పలు కంపెనీలు తమ క్యూ1 ఫలితాలను ప్రకటించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) క్యూ1 లాభం 12.48% పెరిగి రూ.19,160 కోట్లకు చేరింది. ఇండియా జూన్ క్వార్టర్‌లో స్థిరమైన ఫలితాలను నమోదు చేసింది. ఇంజినీరింగ్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ వంటి కంపెనీలు కూడా తమ ఫలితాలను విడుదల చేశాయి. గౌతమ్ అదానీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా మారారు. గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ బీరప్పెల్ టెక్స్‌టైల్స్‌తో విలీనం చేసుకోవాలని నిర్ణయించింది, ఇది వర్టికల్ ఇంటిగ్రేటెడ్ అప్పారెల్ వ్యాపారాన్ని సృష్టిస్తుంది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యూనివర్సల్ బ్యాంక్‌గా మారడానికి ఆర్‌బీఐ అనుమతి పొందింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఉద్యోగులకు వేతన పెంపును ప్రకటించింది, ఐటీ పరిశ్రమలో లేఆఫ్‌ల మధ్య ఇది సానుకూల పరిణామం. అమెరికా రిటైలర్ బెస్ట్ బై భారతదేశంలో హెడ్‌కౌంట్‌ను పెంచాలని ఆలోచిస్తోంది.

**పాలసీలు మరియు పరిశ్రమల వార్తలు :** ఇండియన్ షుగర్ అండ్ బయో-ఎనర్జీ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) ఈ20 ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్‌ను సమర్థించింది, వాహనాలకు హాని కలిగించదని తెలిపింది. ఇది రైతులకు, ఆర్థిక వ్యవస్థకు లాభదాయకమని చెప్పింది. నీతి ఆయోగ్ యూఎస్ నుంచి జీఎం సోయాబీన్, కార్న్ దిగుమతులపై పేపర్‌ను ఉపసంహరించుకుంది, బయోసేఫ్టీ ఆందోళనల కారణంగా. భారత-ఓమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్టీఏ) త్వరలో ఖరారు కానుంది, బైలేటరల్ ట్రేడ్ 10 బిలియన్ డాలర్లు దాటింది.

కేరళ స్టేట్ ఫైనాన్షియల్ ఎంటర్‌ప్రైజెస్ రూ.1 లక్ష కోట్ల టర్నోవర్‌ను సాధించింది, ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ఈవెంట్‌ను ప్రారంభించనున్నారు. ఐసీఐసీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్లకు మినిమమ్ మంత్లీ అవరేజ్ బ్యాలెన్స్ (ఎంఏబీ) ను రూ.50,000కు పెంచింది.

**ఆర్థిక వ్యవస్థ:** ప్రపంచంలో మూడో స్థానం వైపు : భారతదేశం త్వరలో జర్మనీ, జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. యూఎస్, చైనా తర్వాత భారతం ఉంటుంది. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై యూఎస్ టారిఫ్‌లు విధించినా, భారత రిఫైనర్లు కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేశాయి.

**ముగింపు :** శనివారం భారత ఆర్థిక రంగం అనిశ్చితి మరియు అవకాశాల మధ్య సాగింది. యూఎస్ టారిఫ్‌లు సవాలుగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం కొత్త మార్కెట్లు, పాలసీలతో ముందుకు సాగుతోంది. రేపటి నుంచి మరిన్ని పరిణామాలు ఆశించవచ్చు, ముఖ్యంగా కొత్త ఇన్‌కమ్ టాక్స్ బిల్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడుతుంది.


---

### శ్రీవారి ఆలయంలో..

# వైభవంగా శ్రావణ ఉపకర్మ



**తిరుమల, పబ్లిక్ టుడే:** తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ- నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు శ్రీ కృష్ణస్వామివారిని శ్రీ భూవరహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అర్చకులు అభిషేకించారు. అనంతరం స్వామివారికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం నిర్వహించారు. అటు తరువాత శ్రీకృష్ణస్వామివారు ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తిరిగి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పారుపత్తేదార్ హిమంతగిరి, అర్చకులు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



---

# ఘనంగా రాఖీ పౌర్ణమి



**పబ్లిక్ టుడే, సదుం:** మండలంలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. సోదరీ మణులు తమ సోదరులకు రాఖీ కట్టి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ఈశ్వరీయ విశ్వ విద్యాల యంకు చెందిన బ్రహ్మకుమారీ సిస్టర్ జయంతి పలువురికి రాఖీ కట్టారు.